RNI NO : TELTEL/2023/88524

# మెదక్ టుడే

దిన పత్రిక

ఎడిటర్ : సిహెచ్. శివకుమార్ సంపుటి : 04 సంచిక : 199

శనివారం, జులై 04, 2026 , పేజీలు - 4 వెల : 2/-


మన ఆలోచనల తీరును బట్టే మనకు ఆనందం లభిస్తుంది

- ఎమర్సన్



## ఖరీఫ్ సాగుపై మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి కీలక వ్యాఖ్యలు

హైదరాబాద్, జులై 3: ఎల్‌నినో ఎఫెక్ట్ వల్ల ఖరీఫ్ సాగుపై రైతులు అప్రమత్తంగా ఉండాలని మంత్రి ఉత్తమ్ కుమార్ అన్నారు. సూర్యాపేటలో ఏర్పాటు చేసిన ఒక కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ.. ఎల్‌నినో ప్రభావం వల్ల దేశవ్యాప్తంగా వాతావరణంలో పెను మార్పులు వస్తున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. దేశంలో గడచిన జూన్‌లో సాధారణం కంటే 40 శాతం తక్కువ వర్షపాతం నమోదైందని, దీనికి ఎల్‌నినో ప్రభావమే ప్రధాన కారణమని ఆయన వివరించారు. ఇక తెలంగాణ విషయానికి వస్తే జూన్‌లో 22 శాతం వర్షపాతం లోటు ఏర్పడిందని, పొరుగు రాష్ట్రమైన చేశారు.

### సవాల్ చేస్తే కట్టుబడాలి, ఎందుకు వెళ్లలేదు

# మంత్రులపై రేవంత్ సీరియస్..!!

హైదరాబాద్, జులై 3:తెలంగాణలో సవాళ్ల రాజకీయం హీటెక్కింది. మంత్రులు– బీఆర్ఎస్ మధ్య చర్చల సవాళ్లు కొత్త టర్న్ తీసుకున్నాయి. రెండు వైపుల నుంచి సై అంటే సై అన్నారు. చర్చకు సిద్దమని రెండు పార్టీ ల నేతలు ప్రకటించారు. రాజకీయంగా ఉద్రిక్తత పరిస్థితులు కనిపించాయి. కాగా, ఇదే అంశం పైన మంత్రులను సీఎం రేవంత్ మందలించారు. తెలంగాణ భవన్‌కు వస్తానని సవాలు విసిరి ఎందుకెళ్లలేదు.. సవాల్ చేస్తే కట్టుబడాలని వ్యాఖ్యానించినట్లు సమాచారం.తెలంగాణలో రాజకీయంగా మారిన సవాళ్ల వ్యవహారం పైన సీఎం రేవంత్ కీలక వ్యాఖ్యలు చేసారు. మంత్రివర్గ సమా వేశంలో అధికారిక అజెండా తరువాత ఈ అంశాల పైన స్పందించారు. సవాళ్లు చేస్తే కట్టుబడి ఉండాలని వ్యాఖ్యా నించారు. సవాలు చేస్తే కట్టుబడండి. తెలంగాణ భవన్‌కు వస్తానని సవాలు విసిరి ఎందుకెళ్లలేదు? అక్కడికి వెళ్లకుండా సీఎల్పీలోనే ఎందుకున్నారు?" అని ముఖ్యమంత్రి రేవంత్ ప్రశ్నించినట్టు తెలుస్తోంది. అదే సమయంలో.. మనం బహిరంగ చర్చలు ఏవైనా ప్రెస్ క్లబ్



వేదికగా చేయాలని నిర్ణయం తీసుకున్నాం. కానీ కొందరు మంత్రులు గన్‌పార్క్‌కు వెళ్లారు. అక్కడ రెండు గంటల పాటు ఉన్నా.. ఆ తర్వాత వెళ్లిపోయారు. బీఆర్ఎస్ నేతలు వచ్చేదాకా వేచి ఉండా ల్సింది. బహిరంగంగా చర్చించి, వాస్తవాలు చెప్పి... ప్రతిప క్షాన్ని ఆత్మరక్షణలోకి నెట్టేసే అవకాశాన్ని వదులుకున్నారని ఆగ్రహం వ్యక్తం చేసినట్లు సమాచారం.మంత్రులకు దిశా నిర్దేశంఅదే సమయంలో అసలు ప్రతిపక్ష పార్టీల వద్ద లేవనెత్తేందుకు, చర్చించేందుకు సరైన అంశాలే లేవు. వాళ్లకు మీరే పని కల్పించొద్దని చురకలంటించినట్టు తెలుస్తోంది. గురుకులాల టెండర్ల వ్యవహారంలో అవినీతి జరగనప్పటికీ.. జరిగినట్లుగా బీఆర్ఎస్ చేస్తున్న విమర్శలను తిప్పి కొట్టే అవకాశాన్ని మిస్ చేసుకున్నామని సీఎం అసహనం వ్యక్తం చేసినట్లు సమాచారం. రికార్డుస్థాయిలో ధాన్యం కొనుగోళ్లు చేశాం. రుణమాఫీ చేశాం. గృహజ్యోతి, ఉచిత బస్సు వంటి ఎన్నో పథకాలు అమలు చేస్తున్నాం, ప్రజలకు మేలు చేసే కార్యక్రమాలు అమలు చేస్తున్నామని రేవంత్ చెప్పుకొచ్చారు. ఆర్థికంగా ప్రతికూలతలు ఉన్నప్పటికీ సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నాం, ప్రజల్లోకి వెళ్లడానికి ప్రతిపక్షాలకు అవకాశం లేకుండా చేశామని పేర్కొన్నారు. ఇటువంటి సమయంలో కొత్త సవాళు విసరడం ద్వారా సమస్యలు సృషించొద్దని సీఎం సూచించినట్టు తెలుస్తోంది. కాగా, మూసీ పునరుజ్జీవన పథకం తొలి దశ 2027 ముఖ్యమంత్రి నిర్దేశించినట్లు సమాచారం.

## సర్వనాశనం చేశారు..

### బీఆర్ఎస్‌పై భట్టి విక్రమార్క ఫైర్




హైదరాబాద్, జులై 3: మాజీ సీఎం, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌కు ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క సవాల్ విసిరారు. బీఆర్ఎస్ పాలనలో అప్పులపై కేసీఆర్ స్పందించాలన్నారు. ఈరోజు(శుక్రవారం) భట్టి మీడియాతో మాట్లాడుతూ.. బీఆర్ఎస్ హయాంలో మొత్తం అప్పు రూ. 8.21 లక్షల కోట్లు అని.. మొత్తం అప్పుల్లో గత ప్రభుత్వ బకాయిలు ఉన్నాయని తెలిపారు. అప్పులు అన్నీ వాస్తవాలు కాదా.. వీటిని ఎవరు చెల్లిస్తారని ప్రశ్నించారు. అప్పులపై కేసీఆర్ సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు.అప్పులను తక్కువ చేసి చూపేందుకే కేటీఆర్, హరీశ్ ప్రయత్నిస్తున్నారని ఉపముఖ్యమంత్రి మండిపడ్డారు.

# అప్పులపై దుష్ప్రచారం..

## మంత్రి జూపల్లికి హరీశ్‌రావు లేఖ..

హైదరాబాద్: మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్‌రావు.. మంత్రి జూపల్లి కృష్ణారావుకు బహిరంగ లేఖ రాశారు. బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిన అప్పులపై కాంగ్రెస్ ప్రభుత్వం తప్పుడు ప్రచారం చేస్తోందని లేఖలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా అసెంబ్లీలో చేసిన ప్రసంగాల వీడియోలు, ఆర్బీఐ గణాంకాలు సహా పలు ఆధారాలను మంత్రి జూపల్లి వాట్సాప్‌కు పంపినట్లు వెల్లడించారు.హరీశ్‌రావు లేఖలో పేర్కొన్న వివరాల ప్రకారం.. బీఆర్ఎస్ ప్రభుత్వం తొమ్మిదిన్నరేళ్ల పాలనలో తీసుకున్న రుణాలు, ప్రభుత్వ హామీతో తీసుకున్న రుణాలు కలిపి మొత్తం రూ.4.17 లక్షల కోట్లేనని అసెంబ్లీలో



వివరించినట్లు తెలిపారు. ఆ లెక్కలపై ఎక్కడైనా, ఎప్పుడైనా చర్చకు సిద్ధమని అప్పుడే ప్రకటించానని గుర్తు చేశారు. అలాగే, కాంగ్రెస్ ప్రభుత్వం 2023 డిసెంబర్ నుంచి 2026 జూన్ వరకు రూ.1,77,058 కోట్ల అప్పు చేసినట్లు మంత్రి జూపల్లి తన లేఖలో పేర్కొన్నారని తెలిపారు. అయితే, రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా గణాంకాల ప్రకారం 2026 జూన్ 30 నాటికి రాష్ట్ర ప్రభుత్వం చేసిన అప్పు రూ.1,86,067 కోట్లుగా ఉందని హరీశ్‌రావు పేర్కొ న్నారు. మరోవైపు, 2026 మార్చి 18న అసెంబ్లీలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి స్వయంగా ప్రభుత్వం చేసిన ఎఫ్ఆర్‌బీఎం, ఇతర అన్ని రకాల రుణాలు కలిపి రూ.3,47,294 కోట్లుగా ప్రకటించారని ఆయన గుర్తు చేశారు. బీఆర్ఎస్ తమ లెక్కలను మార్చడం లేదని, కాంగ్రెస్ మా త్రం సందర్భానుసారంగా విమర్శించారు.

### 20వేల కానిస్టేబుల్ ఉద్యోగాలు భర్తీ చేయాలని

# సీఎంకు కేటీఆర్ బహిరంగ లేఖ

హైదరాబాద్ : రాష్ట్రంలోని పోలీస్ కానిస్టేబుల్ ఉద్యోగార్థుల తరపున బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ముఖ్యమంత్రికి బహిరంగ లేఖ రాశారు. పోలీస్ ఉద్యోగాలకు పోటీ పడే యువత ఎక్కువ శాతం పేద, మధ్యతరగతి గ్రామీణ వర్గాలేనని తెలిపారు.రేయింబవళ్లు కష్టపడి పోటీలకు సన్నద్ధమవుతున్న నిరుద్యోగుల ఆశలపై నీళ్లు చల్లవద్దని సూచించారు.నీళ్లు, నిధులు, నియామకాలు అన్నదే తెలంగాణ ఉద్యమ నినాదమని పేర్కొన్నారు.నియామకాల విష యంలో కాంగ్రెస్ తీవ్రమైన అన్యాయం చేస్తుందని ఆరోపించారు.17 వేల పోస్టులు ఖాళీ ఉన్నాయని ప్రభుత్వమే చెప్పినా ఇప్పటిదాకా భర్తీ మాత్రం చేయడం లేదని,వేలాది పోలీస్ ఉద్యోగాలు వేస్తామని ముఖ్యమంత్రి, మంత్రులు పలుమార్లు చెప్పిన విషయాన్ని గుర్తు చేశారు .బీఆర్ఎస్ హయాంలో ఎలాంటి హామీ ఇవ్వకున్నా



47 వేల పోలీసు ఉద్యోగాలు భర్తీ చేశామని,2,32,000 ప్రభుత్వ ఉద్యోగాలకు నోటిఫై చేసి 1,60,000 కు పైగా ఉద్యోగాలు భర్తీ చేశామని వెల్లడించారు.ఎన్నికల ముందు యువతకు డిక్లరేషన్ పేరిట కాంగ్రెస్ ప్రభుత్వం హామీలు ఇచ్చి మోసం చేస్తున్నదని విమర్శిం చారు. అధికారంలోకి వచ్చి రెండున్నర ఏళ్లయినా ఉద్యోగాలు వేయడం లేదని,సంవత్సరంలోనే రెండు లక్షల ప్రభుత్వ ఉద్యోగాలు భర్తీ అని చెప్పి దారుణంగా మోసానికి పాల్పడిందని వివరి ంచారు. కేవలం 17 వేల ప్రభుత్వ ఉద్యోగాలు మాత్రమే ఇప్పటిదాకా కాంగ్రెస్ ఇచ్చిందని అన్నారు. రాష్ట్రంలోని యువత కాంగ్రెస్ సర్కార్ తీరుపై తీవ్ర ఆగ్రహంతో ఉన్నారని,వారికి ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని లేఖలో డిమాండ్ చేశారు.

# కేబినెట్ కు కొండా సురేఖ డుమ్మా వెనుక

హైదరాబాద్: తెలంగాణ రాజకీయాల్లో కీలక పరిణామాలు చోటు చేసుకుంటున్నాయి. తాజాగా బీఆర్ఎస్ – మంత్రుల మధ్య సవాళ్ల పర్వం కొనసాగింది. సవాల్ చేసి వెళ్లకపోవటం పైన మంత్రి పైన తాజాగా జరిగిన కేబినెట్ భేటీలో సీఎం రేవంత్ ఆగ్రహం వ్యక్తం చేసారు. ఇదే కేబినెట్ సమా వేశానికి మంత్రి కొండా సురేఖ హాజరు కాలేదు. సురేఖ గైర్హాజరు సమాచారం ఇచ్చినా... అసలు కారణం వేరే ఉందనే చర్చ పొలిటికల్ సర్కిల్స్ లో జరుగుతోంది. ఇదే అంశం ఇప్పుడు కాంగ్రెస్ నేతల్లోనూ ఆ సక్తి కరంగా మారుతోంది.మంత్రి కొండా సురేఖ వ్యవహారం పై మ రోసారి రాజకీయంగా చర్చ మొదలైంది. తాజా కేబినెట్ సమావేశానికి మం త్రి కొండా సురేఖ గైర్హాజరు కావడం ఇప్పుడు రాజకీయ వర్గాల్లో తీవ్ర చర్చనీయాంశంగా మారింది. కొండా సురేఖ తన విదేశీ పర్యటన ముగించుకుని రాష్ట్రానికి తిరిగి వచ్చినప్పటికీ, ఈ రోజు జరిగిన కేబినెట్ భేటీకి రాకపోవడం వెనుక బలమైన కారణాలే ఉండి ఉంటాయనే చర్చ కొనసాగుతోంది. ప్రధానంగా యాదగిరిగుట్ట లక్ష్మీనరసింహస్వామి ఆల య బోర్డు ఏర్పాటు ప్రక్రియకు సంబంధించిన వ్యవహారమే మంత్రి కొం డా సురేఖ అసంతృప్తికి కారణమనే ప్రచారం జోరుగా సాగుతోంది. తన శాఖకు సంబంధించిన అత్యంత కీలకమైన ఈ బోర్డు ఏర్పాటు విషయంలో దేవాదాయ శాఖ మంత్రిగా ఉన్న తన అభిప్రాయాలను పూర్తిగా పరిగణనలోకి తీసుకోలేదనే భావనతో ఆమె ఉన్నట్లు తెలుస్తోంది. ఈ విషయంలో తీవ్ర అలక పూనిన కారణంగానే కొండా సురేఖ ఉద్దేశపూర్వకంగానే కేబినెట్ సమావేశానికి దూరంగా ఉన్నారనే అభిప్రాయం వ్యక్తం అవుతోంది.యాదగిరిగుట్ట ట్రస్టు బోర్డు ఏర్పాటుపైకాగా, ఆలయ



బోర్డు ఏర్పాటు విషయం పై తన సన్నిహితుల వద్ద తీవ్రస్థాయిలో ఆగ్రహం వ్యక్తంచేసినట్టు తెలిసింది. దేవాదాయ శాఖ మంత్రినైన తనకు ఒక్కమాట కూడా చెప్పకుండానే నిర్ణయం తీసుకోవడంపై ఆమె మనస్తాపం చెందినట్టు చర్చ జరుగుతున్నది. ఇప్పటికే యాదగిరిగుట్ట ట్రస్టు బోర్డు ఏర్పాటుపై ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి ప్రభుత్వంపై బహిరంగంగానే తన అసంతృప్తి వ్యక్తం చేసిన విషయం తెలిసిందే. సీఎం రేవంత్‌రెడ్డిపైనే సంచలన వ్యాఖ్యలు చేశారు. రాజగోపాల్‌రెడ్డికి తోడుగా కొండా సురేఖ సైతం బోర్డు ఏర్పాటు విషయంలో ఆగ్రహంతో ఉన్నారు. దీంతో.. ఇప్పుడు ఈ వ్యవహారం పైన రానున్న రోజుల్లో ఎలాంటి పరిణామాలు చోటు చేసుకుంటాయనేది కీలకంగా మారుతోంది.

# ఏపీని ఉక్కు రాష్ట్రంగా మారుస్తాం

## : సీఎం చంద్రబాబు

అమరావతి, జులై 3: ఆంధ్రప్రదేశ్‌ను సరికొత్త పారిశ్రామిక హబ్‌గా, ముఖ్యంగా 'స్టీల్ స్టేట్'గా తీర్చిదిద్దడమే తమ ప్రభుత్వ లక్ష్యమని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. కడప జిల్లాలోని జమ్మలమడుగు మండలం సున్నపురళ్లపల్లెలో రూ.16,350 కోట్లతో నిర్మించనున్న ప్రతిష్టాత్మక జేఎస్‌డబ్ల్యూ రాయలసీమ స్టీల్ ప్లాంట్ నిర్మాణ పనులను ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలోనే మొదటిసారిగా గ్రీన్ స్టీల్‌ను ఉత్పత్తి చేసే ప్లాంట్‌ను రాష్ట్రంలో ఏర్పాటు చేస్తున్నామని ఆయన ప్రకటించారు. కేవలం విశాఖపట్నం మాత్రమే



కాకుండా, రాయలసీమ ప్రాంతాన్ని కూడా 'ఉక్కుసీమ'గా మారుస్తామని హామీ ఇచ్చారు. గతంలో స్టీల్ ప్లాంట్ పేరుతో కొందరు ఐరన్ ఓర్‌ను దోచుకుంటూ స్మగ్లింగ్‌కు పాల్పడ్డారని మండిపడ్డారు. కూటమి ప్రభుత్వ హయాంలో రాయలసీమ ప్రాంతానికి రూ.4 లక్షల కోట్లకు పైగా పెట్టుబడులను తీసుకువచ్చామన్నారు. అంతేకాదు స్థానికంగా పరిశ్రమలు స్థాపించి ఇక్కడి యువతకే ఉపాధి కల్పిస్తామని భరోసా ఇచ్చారు. గతంలో అనంతపురం జిల్లాలో కియా పరిశ్రమను తీసుకురావడం వల్ల ఆ ప్రాంత రూపురేఖలు మారాయన్నారు. ఇప్పటివరకూ అక్కడ 19 లక్షల కార్లు తయారయ్యాయని గుర్తుచేశారు. రాయలసీమకు ఎవరి వల్ల నష్టం జరిగింది, ఎవరి హయాంలో మంచి జరిగిందో ప్ర జలు చరిత్రను ఒకసారి గుర్తుచేసుకోవాలని కోరారు.సీఎం చంద్రబాబు మాట్లాడుతూ.. 'ఒకప్పుడు రాయలసీమలో ఉన్న ఫ్యాక్షన్ సంస్కృతిని అంతం చేశామని, సీమలో పారాల్సింది రక్తం కాదు.. సాగునీరు. ఫ్యాక్షనిజం పోయినప్పటికీ, నేరాలు చేసేవాళ్లు రాజకీయాల్లోకి రావడం దురదృష్టకరం. విధ్వ ంసమే అజెండాగా పెట్టుకున్న ఒక వ్యక్తి రాష్ట్రానికి ఏం చేయగలరు.

### ట్రంప్‌నకు నోబెల్ శాంతి

# బహుమతి ఇవ్వండి

వాషింగ్టన్: అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌పై మాజీ అధ్యక్షుడు జో బైడెన్ కు మారుడు హంటర్ బైడెన్ తీవ్ర వ్యంగ్యాస్త్రాలు సంధించారు. ఇరాన్ యుద్ధాన్ని పదేపదే ముగి ంచానంటూ ట్రంప్ చేస్తున్న ప్రకటనలను ఆయన విమర్శించారు. ఈ మేరకు నోబెల్ శాంతి బహుమతికి ట్రంప్‌ను నామినేట్ చేస్తు న్నా నంటూ సామాజిక మాధ్యమం 'ఎక్స్'లో హంటర్ బైడెన్ పోస్ట్ చేశారు. ఈ వ్యాఖ్యలు అమెరికా రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశంగా మారాయి.'డొనాల్డ్ జె.ట్రంప్‌ను నోబెల్ శాంతి బహు మతికి అధికారికంగా నామినేట్ చేస్తు



న్నాను. చరిత్రలో ఒకే యుద్ధాన్ని ఇన్ని సార్లు ఆపిన అధ్యక్షుడు ఎవరూ లేరు. సీఎన్ఎన్ లెక్కల ప్రకారం ఇరాన్ యుద్ధాన్ని ట్రంప్ కనీసం 38 సార్లు ముగించారు. ఇది నోబెల్ కమిటీ గుర్తించాల్సిన రికార్డు' అంటూ వ్యంగ్యంగా వ్యాఖ్యానించారు. ఈ పోస్ట్ కొద్ది సేపట్లోనే సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. కొందరు హంటర్ వ్యాఖ్యలను చమత్కారంగా అభి వర్ణి ంచగా.. ట్రంప్ మద్దతుదారులు కూడా తమ దైన శైలిలో ప్రతిస్పందించారు. ట్రంప్‌ను నిజంగానే నోబెల్ శాంతి బహుమతికి అర్హుడిగా పేర్కొంటూ పలువురు నెలకొంది.

# కుమారుడి జ్ఞాపకార్థం పేద విద్యార్థులకు ఆర్థిక సాయం: కళ్యాణ్ ఫౌండేషన్ ట్రస్ట్ చైర్మన్ మాదారపు శ్రీనివాస్ ఉదారత





**కొల్చారం జులై 3 (మెదక్ న్యూస్ టుడే):** మెదక్ జిల్లా కొల్చారం మండలం కిష్టాపూర్ గ్రామంలో కళ్యాణ్ ఫౌండేషన్ అండ్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో శుక్రవారం ఒక ఉదాత్తమైన సేవా కార్యక్రమం జరిగింది. ట్రస్ట్ ఫౌండర్ మాదారపు శ్రీనివాస్, కొల్చారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నాగులగారి మల్లేశం గౌడ్ సమక్షంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు.భావోద్వేగాల నడుమ సేవా కార్యక్రమంగత రెండేళ్ల క్రితం అనారోగ్యంతో మరణించిన తన కుమారుడు మాదారపు కళ్యాణ్ జ్ఞాపకార్థం, అతని పుట్టినరోజును పురస్కరించుకొని శ్రీనివాస్ ఈ సాయాన్ని అందించారు. కుమారుడు భౌతికంగా తమ మధ్య లేకపోయినా, అతని పేరు మీద పదిమందికి సహాయం చేయాలనే ఉన్నత ఆశయంతో శ్రీ కళ్యాణ్ ఫౌండేషన్ అండ్ చారిటబుల్ ట్రస్ట్‌ను స్థాపించి ఆయన నిరంతరం పలు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు.బాలిక సమృద్ధి యోజన ద్వారా డిపాజిట్‌గత జనవరిలో కిష్టాపూర్ గ్రామానికి చెందిన అరికెల ఏగొండ సతీమణి అరికెల యాదమ్మ అనారోగ్యంతో మరణించారు. తల్లిని కోల్పోయి అనాథలైన వారి ఇద్దరు కుమార్తెలు నిరీక్షణ, మహిమల దీనస్థితిని మండల కాంగ్రెస్ అధ్యక్షులు నాగులగారి మల్లేశం గౌడ్ ఫౌండేషన్ నిర్వాహకుల దృష్టికి తీసుకెళ్లారు.దీనికి తక్షణమే స్పందించిన మాదారపు శ్రీనివాస్, ఆ ఇద్దరు బాలికల భవిష్యత్తుకు భరోసాగా నిలిచేందుకు "బాలిక సమృద్ధి యోజన" పథకం కింద పోస్ట్ ఆఫీస్‌లో రూ. 10,000 డిపాజిట్ చేశారు. ఈ రోజు స్వయంగా కిష్టాపూర్ గ్రామానికి విచ్చేసి, ఆ పిల్లలను దగ్గరకు తీసుకొని వారికి సంబంధించిన పోస్ట్ ఆఫీస్ పాస్‌బుక్కులను అందజేశారు."నా కుమారుడు కళ్యాణ్ జ్ఞాపకాలు ఎప్పటికీ సజీవంగా ఉండాలనే ఉద్దేశంతోనే ఈ ట్రస్ట్ ద్వారా పేదలకు సాయం అందిస్తున్నాం. తల్లిని కోల్పోయిన ఆ చిన్న పిల్లల చదువుకు, భవిష్యత్తుకు ఈ చిన్న సాయం తోడ్పడుతుందని ఆశిస్తున్నాను. ఈ కార్యక్రమంలోకళ్యాణ్ చారిటబుల్ ట్రస్ట్ ఫౌండర్ మాదారపు శ్రీనివాస్కొల్చారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నాగులగారి మల్లేశం గౌడ్వార్డు సభ్యులు తోష



నవీన్గ్రామ కాంగ్రెస్ నాయకులు మలకే ప్రవీణ్, నాగులగారి నాగరాజు గౌడ్, అక్కేమ్ శ్యామ్, కమ్మరి భాస్కర్ అరికెల నర్సింలు, అరికెల దుర్గయ్య, పెద్దుల వెంకటేశం, అరికెల ఏగొండ తదితరులు పాల్గొన్నారు.

## చేగుంటలో ప్రపంచ మెకానిక్‌ల దినోత్సవ వేడుకలు.. ఘనంగా బైక్ ర్యాలీ

**?చేగుంట, జూలై 03 మెదక్ టుడే న్యూస్**

చేగుంట పట్టణ కేంద్రంలో ప్రపంచ మెకానిక్‌ల దినోత్సవాన్ని పురస్కరించుకుని శుక్రవారం నాడు టూ వీలర్ మెకానిక్ కార్మికులందరూ కలిసి పెద్ద ఎత్తున బైక్ ర్యాలీ నిర్వహించి ఘనంగా సంబరాలు చేసుకున్నారు. అనంతరం అసోసియేషన్ అధ్యక్షులు స్వామి పతాక ఆవిష్కరణ చేశారు. ఈ కార్యక్రమానికి విచ్చేసిన అతిథులను మెకానిక్ సంఘం నాయకులు శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు స్వామి, కొండి శ్రీకాంత్ మాట్లాడుతూ.. రాత్రింబవళ్లు శ్రమిస్తూ వాహనదారులకు సేవలందిస్తున్న టూ వీలర్ మెకానిక్‌ల సంక్షేమం కోసం ప్రభుత్వం ప్రత్యేక ప్రమాద బీమా సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. ప్రతి మెకానిక్‌కు కార్మికశాఖ ద్వారా ప్రభుత్వ గుర్తింపు కార్డు (ఐడీ కార్డ్) అందజేయాలని కోరారు. మెకానిక్‌ల స్వయం ఉపాధిని ప్రోత్సహించేందుకు ఎటువంటి ష్యూరిటీ లేకుండా, వడ్డీ లేని రూ. 3 లక్షల సబ్సిడీ రుణాలు మంజూరు చేయాలని, తద్వారా తాము ఆర్థికంగా స్థిరపడటానికి అవకాశం ఉంటుందని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సంఘం అధ్యక్షుడు స్వామి, కాంగ్రెస్ సీనియర్ నాయకుడు సంద్రుగు సతీష్, శ్రీకాంత్, సంజీవులు, అనిల్, భూపతి, నాగరాజ్, పరిపూర్ణాచారి, రాజు, మండల పరిధిలోని మెకానిక్ కార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## వడియారం జెడ్ పి హెచ్ ఎస్ లో బాలల హక్కులపై అవగాహన, సర్పంచ్ సాయికుమార్ గౌడ్




**చేగుంట జులై 3 మెదక్ టుడే న్యూస్**

చేగుంట మండలం వడియారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో బాలల సభ నిర్వహించి విద్యార్థులకు బాలల హక్కులు బాల్యవివాహాల దుష్పరిణామాలు ఫోక్సో చట్టం, తడి పొడి, చెత్త నిర్వాహణ,వ్యక్తిగత పరిశుభ్రత పై గ్రామ సర్పంచ్ సాయికుమార్ గౌడ్ అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ సాయికుమార్ గౌడ్ తో పాటు హెచ్ఎం లీలావతి, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సిద్ది రాములు, గ్రామ పంచాయతీ సెక్రెటరీ విజయపాల్ రెడ్డి, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొనడం జరిగినది.

# అనంతసాగర్ గ్రామంలో ఫ్రైడే డ్రైడే

**- నాలుగు రకాల చెత్త సేకరణపై అవగాహనా సదస్సు**





**చేగుంట జులై 3 మెదక్ టుడే న్యూస్**

చేగుంట మండలం అనంతసాగర్ గ్రామంలో శుక్రవారం ఉపసర్పంచ్ స్వామి సెక్రటరీ సునంద రాజ్ అధ్యక్షతన ఎస్ డబ్ల్యు ఎం 2026-4రకాల చెత్త సేకరణ పై మహిళలకు గ్రామస్థులతో ప్రత్యేక అవగాహనా సమావేశ సదస్సు నిర్వహించారు ఈ సందర్భంగా సెక్రటరీ సునంద మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు జులై 1 నుండి ప్రతి ఒక్కరూ తమ ఇండ్లలోనే ఈ చెత్తను వేరు చేసి తడి పొడి హానికరా ఈ వేస్ట్ రకాల చెత్తను వేరుచేసి గ్రామ సిబ్బంది అందజేయాలని సూచించారు అలా వేరు చేయని వారి నుండి ఎలాంటి చెత్త సేకరించబోమని పేర్కొన్నారు ఫ్రైడే డ్రైడే పురస్కరించుకొని వర్షాకాలం లో మన పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకునే బాధ్యత గ్రామంలో ప్రతీ ఒక్కరి నిర్వర్తించాలని ఉపసర్పంచ్ వెల్లడించారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ స్వామి,సెక్రటరీ సునంద, గ్రామస్థులు పాల్గొన్నారు

## ఏడుపాయల హుండీ ఆదాయం రూ.65.89 లక్షలు





**పాపన్నపేట,జులై,3,(మెదక్ టుడే న్యూస్)**

పాపన్నపేట ప్రముఖ పుణ్యక్షేత్రమైన శ్రీ ఏడుపాయల వనదుర్గా భవాని దేవస్థానంలో శుక్రవారం హుండీ లెక్కింపు చేపట్టారు. ఆలయ కార్యనిర్వహణాధికారి మఠం వీరేశం పర్యవేక్షణలో జరిగిన ఈకార్యక్రమంలో దేవాదాయ శాఖ మెదక్ జిల్లా ఇన్స్ పెక్టర్ రంగారావు,మెదక్ ఇండియన్ బ్యాంక్ సిబ్బంది,కరీంనగర్ శ్రీ వెంకట అన్నమాచార్య సేవా సమితి సభ్యులు పాల్గొన్నారు. గడిచిన 77 రోజులకు గాను గాను హుండీల ద్వారా రూ. 65,89,200 నగదు ఆదాయం సమకూరింది. అలాగే 38 గ్రాముల మిశ్రమ బంగారం మరియు (1,230 కిలోల) మిశ్రమ వెండి కూడా లభించినట్లు అధికారులు వెల్లడించారు. హుండీ లెక్కింపు కార్యక్రమంలో ఆలయ సిబ్బంది,పాపన్నపేట పోలీస్ సిబ్బంది,శ్రీ వెంకట అన్నమాచార్య సేవా సమితి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# భూ రీసర్వే ప్రక్రియను నిర్దేశిత గడువులోగా,ఎలాంటి జాప్యం లేకుండా పూర్తి చేయాలని

**- రాష్ట్ర రెవెన్యూ కార్యదర్శి**

**- భూ పరిపాలన ప్రధాన కమిషనర్ డీ.ఎస్ లోకేష్ కుమార్ స్పష్టం చేశారు.**



**మెదక్,జులై,3,(మెదక్ టుడే న్యూస్ ప్రతినిధి)**

మెదక్ జిల్లా పర్యటనలో భాగంగా కలెక్టరేట్ కార్యాలయంలో వీడియో సమావేశ మందిరంలో స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్ల శాఖ కమిషనర్, భూభారతి ప్రాజెక్ట్ డైరెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు ,జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్, అదనపు కలెక్టర్ నగేష్, ఏడి ల్యాండ్ సర్వే కిషన్ సంబంధిత ఆర్డీవోలు, తాహాసిల్దార్లు, లైసెన్స్ సర్వేయర్లతో జిల్లాలో భూ సర్వే అమలు తీరు, భూభారతి, సాదా బైనామా , రెవిన్యూ సదస్సులు నిర్వహణ సంబంధిత అంశాలపై భూ పరిపాలన ప్రధాన కమిషనర్ డీఎస్ లోకేష్ కుమార్ సుదీర్ఘంగా చర్చించారు.ఈ సందర్భంగా భూ పరిపాలన ప్రధాన కమిషనర్ డీఎస్ లోకేష్ కుమార్ మాట్లాడుతూ,మెదక్ జిల్లాలో 24 గ్రామాలు రీ సర్వే ఎంపికకగా 7 గ్రామాల్లో పూర్తి రీ సర్వే పూర్తి అయిందని,18 గ్రామ సభలు నిర్వహించారని తెలిపారు. మిగతా జిల్లాలతో పోలిస్తే మెదక్ జిల్లా సమర్థవంతంగా భూ సర్వే నిర్వహించడంపై హర్షం వ్యక్తం చేశారు. భూముల రీ సర్వే ప్రక్రియలో తాసిల్దార్లు ఆర్డీవోలు చిత్తశుద్ధితో వ్యవహరించాలని క్షేత్రస్థాయిలో ఎదుర్కొంటున్న అంశాలను భూ పరిపాలన నిబ నిబంధనలకు లోబడి సర్వే ప్రక్రియ వేగవంతంగా పూర్తి చేయాలన్నారు. ఈ భూ సర్వేలో ప్రభుత్వ భూముల పరిరక్షణలో పటిష్ట చర్యలు తీసుకోవాలని, క్షేత్రస్థాయిలో సర్వే నిర్వహించేటప్పుడు దారిద్య రేఖకు దిగువన ఉన్న నిజమైన భూ లబ్ధిదారులకు న్యాయం చేసే దిశగా ఈ రీ సర్వే జరగాలని స్పష్టం చేశారు. భూముల రీసర్వే ప్రక్రియకు సంబంధించి ఎక్విప్మెంట్స్ సరిపడా అందుబాటులో ఉంచుతామన్నారు. లైసెన్స్ సర్వేయర్లకు

ల్యాండ్ పార్సిల్ మ్యాప్స్ ( ఎల్ పి ఎం) భూముల సరిహద్దులు స్పష్టంగా ఉండేందుకు వీలుగా కొత్తగా ల్యాండ్ పార్శిల్ మ్యాప్ నంబర్లను కేటాయిస్తున్నట్లు తెలిపారు.వివాదాల పరిష్కారానికి ప్రత్యేక చర్యలు తీసుకుంటగతంలో రికార్డుల్లో ఉన్న వ్యత్యాసాలను సరిచేస్తూ, సరిహద్దు వివాదాలను త్వరితగతిన పరిష్కరించాలనే ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన ఆదేశాలతో పటిష్ట ప్రణాళికతో ఈ సర్వే ప్రక్రియ పూర్తి నిర్వహిస్తున్నట్లు తెలిపారు.ప్రభుత్వ సేవలు, మ్యుటేషన్ ప్రక్రియలు పారదర్శకంగా, జాప్యం లేకుండా అందించాలని అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా 134 గ్రామాలు సర్వే ప్రక్రియ పూర్తి అయినవని తెలిపారు. భూ సర్వే నిర్వహించేటప్పుడు గ్రామ సభలు ఏర్పాటు చేసేటప్పుడు డెడ్ లైన్ తప్పనిసరిగా పాటించాలన్నారు. గ్రామసభల తేదీలు వాయిదా వేయకూడదని స్పష్టం చేశారు భూ సర్వేలో బౌండరీ ఫిక్సింగ్, ప్రభుత్వ భూములు గ్రామకంఠం సంబంధిత విషయాలలో పారదర్శకంగా వ్యవహరించాలన్నారు. గతంలో 1946 సంవత్సరంలో సర్వే నిర్వహించడం జరిగిందని అప్పటినుండి ఎలాంటి సర్వే జరగలేదని భూముల రి సర్వే ప్రక్రియ చేపట్టి నిజమైన భూలబ్ధిదారులకు న్యాయం చేసే దిశగా ప్రభుత్వం ఈ కార్యక్రమాన్ని చేపట్టిందన్నారు. లైసెన్స్ సర్వేయర్స్ కు గౌరవ వేతనం అందించే విషయంలో సుముఖత వ్యక్తం చేస్తూ వారం వారం చెల్లింపులు చేసేలా చర్యలు తీసుకోవాలని ల్యాండ్ సర్వేయర్ ఏ, డి కిషన్ ను ఆదేశించారు.అనంతరం సాదాబైనామ, భూభారతి పెండింగ్ దరఖాస్తులపై మండలాల వారీగా రివ్యూ నిర్వహించారు. పెండింగ్ దరఖాస్తులు కట్ ఆఫ్ డేట్ పెట్టుకుని పరిష్కరించాలన్నారు.స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్ల శాఖ కమిషనర్ మరియు భూభారతి ప్రాజెక్ట్ డైరెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు మాట్లాడుతూ,ఎంజాయ్ మెంట్ సర్వే నిర్వహణ అత్యంత పారదర్శకంగా జరగాలని గతంలో నిర్వహించే సర్వే సాధారణ ఎక్విప్మెంట్తో జరిగిందని ఇది పూర్తిగా డిజిటల్ సర్వేనని సమర్థతతో పూర్తిచేయాలని తెలిపారు.జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ మాట్లాడుతూ, రీ-సర్వే కార్యక్రమం నిర్దేశిత గడువులోగా, అత్యంత ఖచ్చితత్వంతో పూర్తి కావడానికి జిల్లా యంత్రాంగం పటిష్టమైన ప్రణాళికతో ముందుకు వెళ్తుందని, కమిషనర్ గారి ఆదేశాల మేరకు పనుల వేగాన్ని మరింత పెంచుతామని తెలిపారు.ఈ కార్యక్రమంలో రెవెన్యూ అధికారులు,పాల్గొన్నారు.

## గడువు ముగిసిన ఆహార పదార్థాల రాకెట్ గుట్టురట్టు..

**న్యూఢిల్లీ:** గడువు ముగిసిన బ్రాండెడ్ ఆహార ఉత్పత్తుల తయారీ లేబుల్స్, గడువు తేదీలను మార్చి, వాటిని తిరిగి ప్యాక్ చేస్తున్న ముఠాగుట్టును పోలీసులు రట్టు చేశారు. రూ.20 లక్షలకు పైగా విలువైన ఆహార ఉత్పత్తులను స్వాధీనం చేసుకున్నారు. ఏడుగురిని అరెస్ట్ చేశారు. (జుఞజూఱతీవస ఖీశీశీస ఘఎఎవ్ దీబర్వస) దేశ రాజధాని ఢిల్లీలో ఈ సంఘటన జరిగింది. ఒక ఫ్యాక్టరీలో బాల కార్మికులు ఉన్నట్లు సమాచారం అందింది. దీంతో ఢిల్లీ పోలీసులు, ఫుడ్ సేఫ్టీ అండ్ స్టాండర్డ్స్ అథారిటీ ఆఫ్ ఇండియా అధికారులు, బదర్‌పూర్ సబ్-డివిజనల్ మేజిస్ట్రేట్, మిషన్ ముక్తి అనే స్వచ్ఛంద సంస్థ సంయుక్తంగా సెర్చ్ ఆపరేషన్ నిర్వహించారు. ఓఖ్లా ఫేజ్-2 లోని మెస్సర్స్ ఎవరూ కనిపించలేదు. అయితే గడువు ముగిసిన, గడువు ముగియబోతున్న ఆహార ఉత్పత్తులను తక్కువ ధరకు కొనుగోలు చేసి కొత్త లేబుళ్లు వేసి, వాటిని తిరిగి ప్యాక్ చేసి పెద్ద ఎత్తున్న అమ్ముతున్న ముఠాగుట్టు బయటపడింది. దీంతో రూ.20 లక్షలకు పైగా విలువైన ఆహార ఉత్పత్తులను సీజ్ చేశారు. ఉత్పత్తి లేబుళ్లను మార్చడానికి వినియోగించే ప్రింటింగ్ యంత్రాలు, సీలింగ్ పరికరాలు, స్టాంపులు, రసాయన ద్రావకాలను కూడా అధికారులు స్వాధీనం చేసుకున్నారు.మరోవైపు అక్రమ రీప్యాకేజింగ్, గడువు ముగిసిన ఆహార ఉత్పత్తుల అమ్మకాలపై పలు సెక్షన్ల కింద పోలీసులు కేసు నమోదు చేశారు. ఏడుగురు నిందితులైన కంపెనీ యజమాని 70 ఏళ్ల దర్శన్ సింగ్ సచ్‌దేవా, మేనేజర్ నితేష్ భరద్వాజ్, అకౌంటెంట్ నరేందర్ కుమార్, ఆపరేటర్ కపిల్, వేర్‌హౌస్ కీపర్ లక్కీ ఓఝా, సూపర్‌వైజర్లు ప్రేమ్ యాదవ్, పవన్ కుమార్ యాదవ్‌ను అరెస్ట్ చేశారు. ఈ ముఠా నెట్‌వర్క్, కార్యకలాపాలపై మరింతగా దర్యాప్తు చేస్తున్నట్లు అధికారులు తెలిపారు.

# ముత్తంగిలో రూ. 2.37 కోట్ల అభివృద్ధి పనులకు శంకుస్థాపన

**- ముత్తంగిని ఆదర్శ డివిజన్‌గా తీర్చిదిద్దుతాం: ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి**





**పటాన్‌చెరు, జూలై 03 (మెదక్ టుడే) న్యూస్ ప్రతినిధి**
సంగారెడ్డి జిల్లా పటాన్‌చెరు నియోజకవర్గం పరిధిలోని ముత్తంగి డివిజన్‌ను అన్ని రంగాల్లో ఆదర్శంగా తీర్చిదిద్దడమే లక్ష్యమని పటాన్‌చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి (జీఎంఆర్) స్పష్టం చేశారు. శుక్రవారం ముత్తంగి డివిజన్ పరిధిలోని పలు కాలనీల్లో రూ. 2 కోట్ల 37 లక్షల అంచనా వ్యయంతో చేపట్టనున్న సీసీ రోడ్లు, డ్రైనేజీ వ్యవస్థ, బోర్ వెల్స్ నిర్మాణ పనులకు ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ప్రతి కాలనీలో మౌలిక వసతుల కల్పనకు తమ ప్రభుత్వం ప్రథమ ప్రాధాన్యతనిస్తుందని తెలిపారు. ప్రజలకు మెరుగైన రహదారులు, పారిశుధ్య సౌకర్యాలు మరియు రక్షిత తాగునీరు అందించడమే ధ్యేయంగా పనులు చేపడుతున్నట్లు పేర్కొన్నారు. ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా నిధులు కేటాయిస్తూ, నిర్ణీత గడువులోగా నాణ్యమైన పనులను పూర్తి చేస్తున్నామని వెల్లడించారు. సమస్యల పరిష్కారం కోసం నిరంతరం క్షేత్రస్థాయిలో పర్యటిస్తూ, ప్రజలకు అందుబాటులో ఉంటున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ ఉపేందర్, మాజీ జెడ్పీటీసీ శ్రీకాంత్ గౌడ్, మాజీ వైస్ ఎంపీపీ ప్రభాకర్, ఆత్మ కమిటీ మాజీ చైర్మన్ కుమార్ గౌడ్, డివిజన్ ఇంజనీరింగ్ విభాగం డీఈ కృష్ణవేణి, ఏఈ ఫైజాన్, సీనియర్ నాయకులు శ్రీనివాస్ రెడ్డి, కిట్టు, మేరాజ్ ఖాన్, సందీప్, ఆబీద్, రామకృష్ణ పాల్గొన్నారు.

# మత్తు పదార్థాల నిర్మూలనకు ప్రత్యేక తనిఖీలు

**- నార్కోటిక్ డాగ్ 'జూబి' సహాయంతో దుకాణాలు, హోటళ్లలో ఆకస్మిక తనిఖీలు**
**అనుమానాస్పద సమాచారం వెంటనే పోలీసులకు అందించాలి**
**హవెలిఘనపూర్ ఎస్సై సత్యనారాయణ**






**మెదక్,జులై,3,(మెదక్ టుడే న్యూస్ ప్రతినిధి)**
మెదక్ జిల్లా ఎస్పీ శ్రీ డి.వి. శ్రీనివాసరావు, ఐపీఎస్ ఆదేశాల మేరకు జిల్లాలో మత్తు పదార్థాల నిర్మూలన, అక్రమ రవాణా నివారణలో భాగంగా హవేలీఘనపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని సర్ధన గ్రామంలో శుక్రవారం ప్రత్యేక తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా నార్కోటిక్ డాగ్ 'జూబి' సహాయంతో గ్రామంలోని హోటళ్లు, కిరాణా దుకాణాలు, టీ స్టాళ్లు, పాన్ షాపులు మరియు ఇతర అనుమానాస్పద ప్రదేశాలను క్షుణ్ణంగా తనిఖీ చేశారు. మత్తు పదార్థాల విక్రయం, నిల్వ, రవాణాపై ప్రత్యేక దృష్టి సారించి విస్తృతంగా తనిఖీలు చేపట్టారు. అదేవిధంగా పాఠశాలలో విద్యార్థులకు డ్రగ్స్ వలన కలిగే నష్టాల పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా హవేలీఘనపూర్ ఎస్ఐ సత్యనారాయణ మాట్లాడుతూ, యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని సూచించారు. గంజాయి, డ్రగ్స్, నిషేధిత పొగాకు ఉత్పత్తులు లేదా ఇతర మాదక ద్రవ్యాల విక్రయం, నిల్వ, రవాణా వంటి చట్టవిరుద్ధ కార్యకలాపాలకు పాల్పడిన వారిపై కఠిన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. దుకాణదారులు చట్టాలను తప్పనిసరిగా పాటించాలని, నిషేధిత వస్తువులను విక్రయించవద్దని సూచించారు. గ్రామాల్లో ఎక్కడైనా మత్తు పదార్థాల విక్రయం లేదా వినియోగం జరుగుతున్నట్లు తెలిసినా, అనుమానాస్పద వ్యక్తులు కనిపించినా వెంటనే సమీప పోలీస్ స్టేషన్‌కు లేదా డయల్-112కు సమాచారం అందించాలని ప్రజలను కోరారు. మత్తు పదార్థాల రహిత సమాజ నిర్మాణంలో ప్రజల సహకారం ఎంతో కీలకమని, జిల్లాలో ఇటువంటి ప్రత్యేక తనిఖీలు, అవగాహన కార్యక్రమాలు నిరంతరం కొనసాగుతాయని ఎస్ఐ సత్యనారాయణ తెలిపారు. ఈ కార్యక్రమంలో హవేలీఘనపూర్ పోలీస్ స్టేషన్ సిబ్బంది, నార్కోటిక్ డాగ్ హ్యాండ్లర్ శ్రావణ్ పాల్గొన్నారు.

# డీజీపీ కార్యాలయంలో నిరసన: కవితక్క అక్రమ అరెస్టుపై తుమ్మల చంద్రశేఖర్ రెడ్డి తీవ్ర నిరసన





**పటాన్‌చెరు, జూలై 03:(మెదక్ టుడే) న్యూస్ ప్రతినిధి**
తెలంగాణ రాష్ట్రంలో ఆందోళనకారుల పట్ల, ముఖ్యంగా మహిళల పట్ల పోలీసులు వ్యవహరిస్తున్న తీరుపై తీవ్ర ఆగ్రహం వ్యక్తమవుతోంది. తెలంగాణ రాష్ట్ర రక్షణ సేన పటాన్‌చెరు నియోజకవర్గం ఇంచార్జ్ తుమ్మల చంద్రశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో, కవితక్క అక్రమ అరెస్టును నిరసిస్తూ మరియు ఈ వ్యవహారంలో బాధ్యులైన ఎస్.హెచ్.ఓ లపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతూ డీజీపీ కార్యాలయం వద్ద నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా తుమ్మల చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ, "కాంగ్రెస్ ప్రభుత్వం, సీఎం రేవంత్ రెడ్డి కుట్రతోనే తెలంగాణ రాష్ట్ర రక్షణ సేన అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత అక్క అక్రమంగా అరెస్టు చేశారు. పోలీసులు ప్రభుత్వం పంపిన కుట్రల మేరకు ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నారు," అని ఆరోపించారు. అంతేకాకుండా, "ఒక మహిళను అరెస్టు చేసి 12 గంటల పాటు పోలీసు స్టేషన్‌లో ఉంచడం ఎంతవరకు న్యాయం? ఏ చట్టం ప్రకారం మీరు అలా ఉంచారు? డీజీపీ దీనిపై వెంటనే మాకు వివరణ ఇవ్వాలి," అని ఆయన నిలదీ శారు. ఈ అక్రమ అరెస్టుకు బాధ్యులైన ఎస్.హెచ్.ఓ మరియు సంబంధిత పోలీసు సిబ్బందిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ, తుమ్మల చంద్రశేఖర్ రెడ్డి తన కార్యకర్తలు మరియు అడ్వకేట్లతో కలిసి డీజీపీ కార్యాలయం వద్ద ధర్నా నిర్వ హిస్తున్నట్లు ప్రకటించారు. ప్రజాస్వామ్య ప్రభుత్వంలో ఇటువంటి అక్రమ అరెస్టులు, నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరించే అధికారుల తీరును సహించేది లేదని ఆయన స్పష్టం చేశారు.

# నారాయణరెడ్డి కాలనీలో డ్రైనేజీ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలి

**- అధికారులతో కలిసి కాలనీని పరిశీలించిన**
**అమీన్పూర్ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు శశిధర్ రెడ్డి**



**అమీన్ పూర్, జూలై 03:(మెదక్ టుడే) న్యూస్ ప్రతినిధి**
బీరంగూడ డివిజన్ పరిధిలోని నారాయణరెడ్డి కాలనీ ఫేజ్-2లో నెలకొన్న తీవ్రమైన డ్రైనేజీ సమస్యను వెంటనే పరిష్కరించాలని అమీన్ పూర్ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు శశిధర్ రెడ్డి సంబంధిత అధికారులను కోరారు. గురువారం ఆయన అధికారులతో కలిసి కాలనీలో క్షేత్రస్థాయిలో పర్యటించి పరిస్థితిని పరిశీలించారు. ఈ సందర్భంగా స్థానిక కాలనీవాసుల సమస్యలను శశిధర్ రెడ్డి అడిగి తెలుసుకున్నారు. వర్షాకాలం ప్రారంభమైనప్పటి నుండి డ్రైనేజీ నీరు రోడ్లపైకి పొంగిపొర్లుతోందని, దీనివల్ల రాకపోకలకు తీవ్ర అంతరాయం కలగడమే కాకుండా, దుర్వాసనతో ప్రజలు అస్తవ్యస్తంగా జీవిస్తున్నారని కాలనీవాసులు ఆయనకు వివరించారు. మురుగునీరు రోడ్లపై నిల్వ ఉండటం వల్ల దోమలు పెరిగి, వ్యాధులు ప్రబలే ప్రమాదం ఉందని, తక్షణమే అధికారులు స్పందించి సమస్యను పరిష్కరించాలని శశిధర్ రెడ్డి అధికారులకు సూచించారు. త్వరలో పరిష్కరిస్తాం: అధికారులుకాలనీలో క్షేత్రస్థాయి పరిస్థితిని పరిశీలించిన అధికారులు మాట్లాడుతూ, డ్రైనేజీ వ్యవస్థలో ఉన్న లోపాలను గుర్తించామని, సమస్య పరిష్కారానికి అవసరమైన చర్యలను యుద్ధ ప్రాతిపదికన చేపడతామని హామీ ఇచ్చారు. అధికారుల స్పందనపై కాలనీవాసులు హర్షం వ్యక్తం చేశారు. తమ సమస్యపై చొరవ తీసుకుని, అధికారులను ఘటనా స్థలానికి రప్పించి పరిష్కారానికి కృషి చేసిన శశిధర్ రెడ్డికి స్థానికులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాలనీ ప్రెసిడెంట్ హేమంత్, శేంకర్, కాలనీ సభ్యులు పాల్గొన్నారు.


# బీరంగూడ గుట్టలో వెయ్యికి పైగా మొక్కల పెంపకం: పర్యావరణ పరిరక్షణలో ముందుకొచ్చిన ప్రైవేట్ సంస్థ





**అమీన్ పూర్, జూలై 03:(మెదక్ టుడే) న్యూస్ ప్రతినిధి**
పర్యావరణాన్ని కాపాడాలనే సంకల్పంతో ప్రముఖ ఆర్థిక సేవల సంస్థ వెల్స్ ఫార్గో, బీరంగూడలోని శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి దేవాలయ ప్రాంగణంలో భారీ వృక్షారోపణ కార్యక్రమాన్ని చేపట్టింది. గుట్టపై ఉన్న ఆలయ పరిసరాల్లో మొత్తం 5,200 మొక్కలను నాటేందుకు ఈ సంస్థ శ్రీకారం చుట్టింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన ఆలయ ధర్మకర్తల మండలి అధ్యక్షులు సుధాకర్ యాదవ్, కార్యనిర్వహణ అధికారి దేవ నాదం సమక్షంలో సంస్థ ప్రతినిధులు మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆలయ అధ్యక్షులు సుధాకర్ యాదవ్ మాట్లాడుతూ, "పర్యావరణాన్ని కాపాడేందుకు, ఆలయ ఆవరణను పచ్చదనంతో నింపేందుకు ముందుకు వచ్చిన సంస్థ కృషి అభినందనీయం. కార్పొరేట్ సంస్థలు కేవలం వ్యాపారానికే పరిమితం కాకుండా, సామాజిక బాధ్యతలో భాగంగా ప్రకృతి పరిరక్షణలో భాగస్వా ములు కావడం సమాజానికి ఆదర్శం" అని కొనియాడారు. దేవాలయ ప్రాంగణంలో నాటిన ప్రతి ఒక్క మొక్కను దేవాదాయ శాఖ తరఫున ప్రత్యేక పర్యవేక్షణలో సంరక్షిస్తామని, అవి వృక్షాలుగా ఎదిగే వరకు అన్ని జాగ్రత్తలు తీసుకుంటామని ఆయన హామీ ఇచ్చారు. ప్రకృతిని కాపాడేందుకు ఇటువంటి కార్యక్రమాలు నిరంతరం కొనసాగాలని, ఇతర స్వచ్ఛంద సంస్థలు కూడా ఇందుకు ముందుకు రావాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో దేవాదాయ శాఖ సభ్యులు, ఆలయ అర్చకులు, ఆలయ కమిటీ మెంబర్స్,అధికారులు, పలువురు ప్రకృతి ప్రేమికులు మరియు భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఆలయ పరిసరాలను హరితవనంగా మార్చేందుకు చేపట్టిన ఈ నిర్ణయంపై స్థానికులు హర్షం వ్యక్తం చేశారు.

# బాచుపల్లిలో 13 కిలోల గంజాయి పట్టివేత.. ఒకరి అరెస్ట్..!



**: హైదరాబాద్:** మరోసారి భారీగా గంజాయి(+ఖుఅయిఖు) పట్టుబడింది. బాచుపల్లి ఎక్స్ రోడ్‌లో పోలీసులు జరిపిన తనిఖీల్లో 13 కిలోల గంజాయి(కన్నాబిస్)తో ఓ యువకుడు దొరికాడు. విచారణ అనంతరం అతడిని ఒడిశాకు చెందిన కృష్ణ జెనా(29)గా గుర్తించారు. అక్రమంగా ఇతర ప్రాంతాలకు మత్తుపదార్థాలను తరలిస్తున్న అతడి నుంచి పోలీసులు ఏడు ప్యాకెట్ల గంజాయి, వివో మొబైల్ ఫోన్ స్వాధీనం చేసుకున్నారు. గంజాయి తరలిస్తున్నారనే పక్కా సమాచారంతో బాచుపల్లి ఎక్స్ రోడ్డులో శుక్రవారం పోలీసులు తనిఖీలు చేశారు. సోదాలు చేస్తుండగా కృష్ణ జెనా అనే యువకుడి వద్ద 13 కిలోల గంజాయి పట్టుబడింది. అతడి దగ్గర నుంచి ఏడు ప్యాకెట్లలో చుట్టి ఉన్న గంజాయిని, వివో మొబైల్ ఫోన్‌ను స్వాధీనం చేసుకున్నారు.'గంజాయిని ఎక్కడ కొన్నావు? ఎక్కడికి తరలిస్తున్నావు?' అని ప్రశ్నించగా.. తనది ఒడిశా అని, ప్రస్తుతం గుజరాత్‌లోని సూరత్‌లో నివసిస్తున్నట్టు అతడు చెప్పాడు. ఒడిశా నుంచి తాను గంజాయిని తీసుకొని సూరత్‌లో అమ్మేందుకు వెళ్తున్నానని పోలీసుల విచారణలో కృష్ణ జెనా వెల్లడించాడు. కృష్ణకు సహకరించిన ఒడిశా బాలుగావ్ ప్రాంతానికి చెందిన జీలా పరారీలో ఉన్నాడని, అతడి కోసం వెతుకుతున్నామని పోలీసులు తెలిపారు.

# మిత్ర విహార్ కాలనీ పార్కు అభివృద్ధికి అడుగులు: అధికారులకు వినతిపత్రం అందజేసిన మాజీ ఎంపీపీ ఈర్ల దేవానంద్






**అమీన్‌పూర్, జూలై 03:(మెదక్ టుడే) న్యూస్ ప్రతినిధి**
అమీన్‌పూర్ జిహెచ్ఎంసి పరిధిలోని బీరంగూడ డివిజన్ పరిధిలోని పటేల్‌గూడలోని మిత్ర విహార్ కాలనీలో పార్కు అభివృద్ధిని వేగవంతం చేయాలని కోరుతూ, అమీన్‌పూర్ మాజీ ఎంపీపీ ఈర్ల దేవానంద్ చొరవ తీసుకున్నారు. పటాన్‌చెరు ఎమ్మెల్యే శ్రీ గూడెం మహిపాల్ రెడ్డి గారు పార్కు అభివృద్ధికి సంబంధించి పంపిన లేఖను, దేవానంద్ కాలనీవాసులతో కలిసి అమీన్‌పూర్ మండల తహసీల్దార్ మరియు సిఎంసి జోనల్ కమిషనర్ కార్యాలయాల్లో అందజేశారు. కాలనీ ప్రజల సమక్షంలో వినతిఈ సందర్భంగా పెద్ద సంఖ్యలో మిత్ర విహార్ కాలనీవాసులు దేవానంద్ తో కలిసి అధికారులను కలిశారు. కాలనీలో పార్కు అందుబాటులో లేకపోవడం వల్ల నివాసితులు పడుతున్న ఇబ్బందులను ఆయన అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. పార్కు నిర్మాణ పనులను ఎటువంటి జాప్యం లేకుండా వెంటనే ప్రారంభించి, స్థానికులకు కావాల్సిన క్రీడా స్థలాలు, వాకింగ్ ట్రాక్ మరియు పచ్చదనాన్ని పెంపొందించాలని కోరారు. త్వరితగతిన పనులు చేపడతామన్న అధికారులుమాజీ ఎంపీపీ ఈర్ల దేవానంద్ నేతృత్వంలో వచ్చిన కాలనీవాసుల విన్నపంపై అధికారులు సానుకూలంగా స్పందించారు. పార్కు అభివృద్ధికి అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటామని, ఇతర సంబంధిత శాఖలతో సమన్వయం చేసి పనులను వీలైనంత త్వ రగా గ్రౌండ్ లెవెల్‌లో ప్రారంభించేలా కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాలనీ ప్రతినిధులు, పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# సిద్ధి గణపతిని దర్శించుకున్న మాజీ మంత్రి హరీష్‌రావు..
# రుద్రారంలో ఘనంగా సంకష్టహర చతుర్దశి వేడుకలు





**పటాన్‌చెరు, జూలై 03:(మెదక్ టుడే) న్యూస్ ప్రతినిధి**
పటాన్‌చెరు నియోజకవర్గం, ఇస్నాపూర్ మున్సిపాలిటీ పరిధిలోని రుద్రారం శ్రీ గణేష్ గడ్డ సిద్ధి గణపతి దేవస్థానంలో సంకష్టహర చతుర్దశి వేడుకలు కన్నుల పండువగా జరిగాయి. ఈ పర్వదినాన్ని పురస్కరించుకుని తెలంగాణ మాజీ మంత్రి, సిద్దిపేట శాసనసభ్యులు హరీష్‌రావు ఆలయాన్ని సందర్శించి, సిద్ధి గణపతి స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

ఆలయం వద్ద హరీష్‌రావుకు ఘన స్వాగతం:
ఆలయానికి విచ్చేసిన హరీష్‌రావు కి ఆలయ అర్చకులు, ప్రజా ప్రతినిధులు మరియు బీఆర్ఎస్ నాయకులు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ లతా వెంకటేష్, వడ్డేరాజు, పాండు మరియు స్థానిక నాయకులు ఆయనను శాలువాలతో ఘనంగా సన్మానించారు.కోరిన కోర్కెలు తీర్చే సిద్ధి గణపతి:ఈ సందర్భంగా హరీష్‌రావు మాట్లాడుతూ, "రుద్రారంలోని గణేష్ గడ్డ సిద్ధి గణపతి స్వయంభుగా వెలసి, భక్తుల కొంగుబ ంగారంగా విరాజిల్లుతున్నారు. చుట్టుపక్కల రాష్ట్రాల నుండి సైతం భక్తులు ఇక్కడికి తరలివచ్చి స్వామి వారిని దర్శించు కోవడం విశేషం" అని పేర్కొన్నారు. ఆలయ అభివృద్ధిలో భాగంగా ఈవో లావణ్య, అర్చకులు, సిబ్బంది మరియు పాలకమ దలి సభ్యులు చేస్తున్న సేవలను, అలాగే ప్రతిరోజూ నిర్వహిస్తున్న అన్నప్రసాద వితరణ కార్యక్రమాలను ఆయన అభినందిం చారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి గడిల శ్రీకాంత్ గౌడ్, ఇస్నాపూర్ మున్సిపాలిటీ కౌన్సిలర్లు లతా వెంకటేష్, బి. పాండు, రాజు, సంధ్య నవీన్ రెడ్డి, పటాన్‌చెరు నియోజకవర్గ బీఆర్ఎస్ నాయకులు శ్రీకాంత్, మీరాజ్ ఖాన్, మన్నె రాజు తదితరులతో పాటు పెద్ద సంఖ్యలో పార్టీ శ్రేణులు, భక్తులు పాల్గొన్నారు.

# ఓటర్లకు మరింత అవగాహన కల్పించాల్సి ఉంది : పద్మారావు గౌడ్




**సికింద్రాబాద్** : సికింద్రాబాద్ పరిధిలో ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ (ఎస్. ఐ. ఆర్) కార్యక్రమంలో భాగంగా అర్హులైన ఓటర్ల పేర్లు నమోదు చేసుకొనేలా పకడ్బందీ ఏర్పాట్లు జరపాలని సికింద్రాబాద్ శాసనసభ్యులు, మాజీ డిప్యూటీ స్పీకర్ తీగుళ్ళ పద్మారావు గౌడ్ అధికారులకు, బీ. ఆర్. ఎస్. శ్రేణులకు సూచించారు. అవసరమైన పక్షంలో ప్రజలకు ఉపకరించేలా సహాయతా కేంద్రాలను ఏర్పాటు చేస్తామని ఆయన తెలిపారు. చిలకలగూడా లో స్థానికులు ఏర్పాటు చేసిన సహాయతా కేంద్రాన్ని పద్మారావు గౌడ్ శుక్రవారం పరిశీలించారు. అదే విధంగా జోషి కాంపౌండ్ లో ఏనుమరేషన్ పత్రాల పంపిణీ ప్రక్రియ ను పద్మారావు గౌడ్ పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అర్హులైన ప్రతి ఒక్కరి ఓటును జాబితాలో పొందేలా కృషి చేయాలని బీ.ఎల్. ఏ. లు చొరవ తీసుకోవాలని ఆదేశించారు. బీ. ఆర్. ఎస్. యువ నేత తీగుళ్ళ కిశోర్ కుమార్, సమన్వయకర్త రాజా సుందర్ , జహంగీర్ భాయి తదితరులు పాల్గొన్నారు.

# అంతర్జాతీయ పరిజ్ఞానం అనర్గల వాక్చాతుర్యం

**రాష్ట్రస్థాయి ఆదర్శ ఐక్యరాజ్యసమితి కార్యక్రమంలో 9 మంది మెదక్ విద్యార్థుల ఉత్తమ ప్రతిభ**
**అదనపు కలెక్టర్ నగేష్**

**మెదక్,జులై,3,(మెదక్ టుడే న్యూస్ ప్రతినిధి)**
రాష్ట్ర స్థాయిలో ప్రభుత్వ పాఠశాలలకు మొదటి సారిగా నిర్వహించిన ఆదర్శ ఐక్యరాజ్యసమితి కార్యక్రమంలో విజేతలుగా నిలిచిన తొమ్మిది మంది విద్యార్థులను జిల్లా అదనపు కలెక్టర్ మెంచు నగేష్ విద్యార్థులను అభినందించారు. ఇలాంటి కార్యక్రమాల వలన విద్యార్థులలో నాయకత్వ పటిమను వెలికి తీసేందుకు , అంతర్జాతీయ పరిజ్ఞానాన్ని కలిగించేందుకు ఇవి ఎంతగానో ఉపయోగపడుతుందని వారు పేర్కొన్నారు. విద్యార్థులలో భావవ్యక్తీకరణ నైపుణ్యం వెల్లి విరవాలంటే ఇలాంటి కార్యక్రమాలతో పాటు మాదిరి పార్లమెంట్ వంటి కార్యక్రమాలను మండల, జిల్లా స్థాయిలో కూడా నిర్వహించాలని జిల్లా విద్యాధికారి రాజు సోషల్ ఫోరం సభ్యులకు సూచించారు. అదేవిధంగా రాష్ట్రస్థాయిలో విజేతలుగా నిలిచిన తొమ్మిది మంది విద్యార్థులను అభినందించారు. అదేవిధంగా వారు రాష్ట్రస్థాయిలో విజేతలుగా నిలిచేందుకు వారిని ప్రోత్సహిస్తూ ముందుండి నడిపించినటువంటి గైడ్ టీచర్లను శాలువాలతో సన్మానించడం జరిగింది. రాష్ట్రస్థాయిలో నిర్వహించిన ఆదర్శ ఐక్యరాజ్యసమితి కార్యక్రమాన్ని రాష్ట్రస్థాయిలో పాఠశాల విద్యాశాఖ మరియు తెలంగాణ సాంఘిక శాస్త్ర ఫోరం సంయుక్త ఆధ్వర్యంలో హైదరాబాదులోని రాజేంద్రనగర్ టీజీర్డ్ లో మే నెలలో నిర్వహించారు. ఈ రాష్ట్రస్థాయి సమావేశానికి మొత్తం తెలంగాణ రాష్ట్రంలోని 23 జిల్లాల నుండి ప్రతి జిల్లాకు పది మంది వివిధ దేశాల ప్రతినిధులుగా ఒకరు అంతర్జాతీయ ప్రెస్ మండలి



సభ్యులుగా విద్యార్థులు హాజరయ్యారు. ఈ మొత్తం మంది విద్యార్థులను ఐదు కమిటీలుగా ఏర్పాటు చేయడం జరిగింది. మెదక్ జిల్లాకు ఐక్యరాజ్యసమితి బాలల నిధి అనే కమిటీలో దోపిడీ, అక్రమ రవాణా, కార్మిక దోపిడీలను నివారించడానికి మరియు ప్రతిస్పందించడానికి బాలల రక్షణ చట్రాన్ని మెరుగుపరచడం అనే అంశాన్ని కేటాయించడం జరిగింది. ఈ అంశంలో నాలుగు విభాగాలలో 10 ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు కేటాయించడం జరిగింది. అందులో 8 మంది విద్యార్థులు మెదక్ జిల్లాకు చెందిన వారే విశేషం.ఈ అంశంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ముస్లాపూర్ అల్లాదుర్గుకు చెందిన పల్లె పూజ శ్రీ టర్కీ దేశ ప్రతినిధిగా వ్యవహరించి ఉత్తమ డెలికేట్ అవార్డును పొందడం జరిగింది. అదేవిధంగా రెండు హై కమండెషన్ అవార్డులలో రెండూ మెదక్ జిల్లా విద్యార్థులకే దక్కటం అభినందనీయం అందులో శంకరంపేట ఆర్ మోడల్ స్కూల్ కు చెందిన బి అభిజ్ఞ ఎమన్ దేశానికి ప్రతినిధిగా, నర్సాపూర్ జక్కపల్లి మోడల్ స్కూల్ విద్యార్థి ఎల్ వనిశిక థాయిలాండ్ దేశానికి ప్రతినిధిగా వ్యవహరించి ఈ అవార్డులను పొందారు. స్పెషల్ మెన్షన్ అవార్డుల్లో భాగంగా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కూచన్ పల్లి హవేలీ ఘన్పూర్ మండలానికి చెందిన కే అభినయ వియత్నాం ప్రతినిధిగా వ్యవహరించి ఈ అవార్డును గెలుచుకున్నారు. అదేవిధంగా హానరబుల్ మెన్షన్ లో భాగంగా ఐదు అవార్డులలో నాలుగు మెదక్ జిల్లాకే దక్కాయి నర్సాపూర్ జక్కపల్లి మోడల్ స్కూల్ కు చెందిన ఆర్సియా ఫాతిమా ఉగాండాకు ప్రతినిధిగా, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కాళ్ళకల్ మనోహరాబాద్ మండలానికి చెందిన పావులే ఐశ్వర్య యునైటెడ్ స్టేట్స్ ఆఫ్ అమెరికా కు ప్రతినిధిగా , యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ కు ప్రతినిధిగా ఎ సమీక్ష , టి జి ఆర్ ఎస్ గర్ల్స్ మెదక్, వార్డు నెంబర్ వన్ గాంధీనగర్ కు చెందిన తోవల్లి జయశ్రీ యునైటెడ్ కింగ్డమ్ ప్రతినిధిగా వ్యవహరించి ఈ అవార్డులను పొందారు. అదేవిధంగా అంతర్జాతీయ ప్రెస్ లో స్పెషల్ మెన్షన్ అవార్డులో భాగంగా శంకరంపేట ఆర్ మాడల్ స్కూలుకు చెందిన చైతన్య తేజ కు ఈ అవార్డు దక్కింది.ఈ కార్యక్రమంలో జిల్లా అకాడమిక్ మానిటరింగ్ అధికారి సుదర్శనం మూర్తి, సాంఘిక శాస్త్ర జిల్లా ఫోరం అధ్యక్షులు తిరునగరి నర్సింలు, సోషల్ ఫోరం రాష్ట్ర బాధ్యులు ఉన్నం రవిబాబు, సోషల్ ఫోరం జిల్లా కోశాధికారి సత్యనారాయణ, గైడ్ టీచర్లు పాల్గొన్నారు

# హరిత రక్షణ భవిష్యత్తుకు వెయ్యి ఈత మొక్కలు.

**- పెద్ద చెరువు కట్టపై వన మహోత్సవం**



**భిక్నూర్, జూలై 3 :** పర్యావరణ పరిరక్షణకు చేయూతనిస్తూ బిక్నూర్ మండలంలోని జంగంపల్లి గ్రామంలో అబ్కారీ శాఖ ఆధ్వర్యంలో వన మహోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. గ్రామంలోని పెద్ద చెరువు కట్టపై వెయ్యి ఈత మొక్కలను నాటారు. గ్రామ సర్పంచ్ వాణి వాసు యాదవ్ మొక్కలు నాటి కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ ప్రకృతిని పరిరక్షించడం ప్రతి పౌరుడి బాధ్యత అని, నాటిన ప్రతి మొక్కను బిడ్డలా సంరక్షించాలని పిలుపునిచ్చారు. చెరువు కట్టను పచ్చదనంతో నింపేందుకు చేపట్టిన ఈ కార్యక్రమం ఆదర్శప్రాయమని పేర్కొన్నారు.కార్యక్రమంలో ఎక్సైజ్ సీఐ సుందర్ సింగ్, ఎక్సైజ్ ఎస్సై దీపిక, ఉప సర్పంచ్ ప్రకాష్ గౌడ్, గౌడ సంఘం ప్రతినిధులు, గ్రామ ప్రజలు ఉత్సాహంగా పాల్గొని మొక్కలు నాటారు.

# గీతంలో పికిల్ బాల్ కోర్టులు ప్రారంభం

**- కొత్త వినోద సౌకర్యాలను కూడా ప్రారంభించి, సరదాగా మ్యాచ్ ఆడిన ప్రోవీసీ**





**పటాన్‌చెరు, జూలై 03:(మెదక్ టుడే) న్యూస్ ప్రతినిధి**
హైదరాబాదులోని గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం, క్రీడలు, శారీరక దారుఢ్యం (ఫిట్ నెస్), విద్యార్థుల సంక్షేమాన్ని ప్రోత్సహించడంలో తన నిబద్ధతను మరింత బలోపేతం చేస్తూ, శుక్రవారం నాడు కొత్తగా అభివృద్ధి చేసిన రెండు పికిల్ బాల్ కోర్టులతో పాటు పలు ఇతర ఇండోర్ వినోద సౌకర్యాలను ప్రారంభించింది.విశ్వవిద్యాలయంలో ఇప్పటికే ఉన్న ఇండోర్ స్పోర్ట్స్ కాంప్లెక్స్ కు విస్తరణగా అభివృద్ధి చేసిన ఈ కొత్త పికిల్ బాల్ కోర్టులను హైదరాబాదు అదనపు ఉప కులపతి ప్రొఫెసర్ డి.ఎస్. రావు లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా, ప్రొఫెసర్ రావు, రెసిడెంట్ డైరెక్టర్ డీవీవీఎస్ఆర్ వర్మ, ఆతిథ్య విభాగం-క్యాంపస్ లైఫ్ డైరెక్టర్ అంబికా ఫిలిప్, ఇతర ప్రముఖులతో కలిసి ఒక స్నేహపూర్వక ప్రారంభ మ్యాచ్ ఆడారు. అద్భుతమైన క్రీడా విజయానికి గుర్తింపుగా, పికిల్ బాల్ కోర్టు రిబ్బను కత్తిరించి, కోర్టులను ప్రారంభించవలసిందిగా జాతీయ స్థాయి పికిల్ బాల్ పోటీలలో బంగారు పతకం గెలుపొందిన ఆర్కిటెక్చర్ విద్యార్థిని ఆశ్రిత రాజు దాట్లను ప్రోవీసీ ఆహ్వానించారు.ప్రారంభోత్సవ కార్యక్రమంలో భాగంగా, డైరెక్టరేట్ ఆఫ్ స్పోర్ట్స్ డిప్యూటీ డైరెక్టర్ డాక్టర్ ఎం. నారాయణరావు చౌదరి, వివిధ క్రీడా విభాగాలకు ప్రాతినిధ్యం వహిస్తున్న కోచ్ లతో కలిసి సాంప్రదాయ పూజ నిర్వహించారు.అదే సందర్భంగా, ప్రొఫెసర్ రావు ఎయిర్ హాకీ, టేబుల్ సాకర్ (ఫూస్ బాల్), స్నూకర్/ఎయిర్ బాల్ పూల్, లూడో, వైకుంఠపాళి (స్నేక్ అండ్ లాడర్), ఇతర ఇండోర్ ఆటలతో సహా అనేక కొత్త వినోద సౌకర్యాలను కూడా ప్రారంభించారు. ఇవి విద్యార్థులకు వారి విద్యాభ్యాసానికి మించి వినోదం, విశ్రాంతి కోసం అదనపు అవకాశాలను అందిస్తాయి.ఈ సందర్భంగా విశ్వవిద్యాలయ ఉన్నతాధికారులు మాట్లాడుతూ, ఈ కొత్త సౌకర్యాలు కేవలం విద్యా నైపుణ్యాన్నే కాకుండా విద్యార్థులలో శారీరక దృఢత్వం, మానసిక శ్రేయస్సు, సామాజిక భాగస్వామ్యాన్ని పెంపొందించే ఉత్సాహభరితమైన ప్రాంగణ వాతావరణాన్ని సృష్టించడంపై గీతం నిరంతర దృష్టిని ప్రతిబింబిస్తున్నాయని అన్నారు.ఈ ప్రారంభోత్సవ కార్యక్రమానికి వివిధ స్కూళ్ల డైరెక్టర్లు, ప్రిన్సిపాళ్లు, పలు విభాగాల అధిపతులు, అధ్యాపకులు, పరిపాలనా సిబ్బంది, కోచ్ లతో పాటు పెద్ద సంఖ్యలో విద్యార్థులు హాజరయ్యారు.ప్రాంగణ జీవితాన్ని సుసంపన్నం చేయడానికి, సంపూర్ణ అభ్యాస అనుభవాన్ని అందించడానికి విశ్వవిద్యాలయం చేస్తున్న నిరంతర ప్రయత్నాలను ప్రశంసిస్తూ, విద్యార్థులు ఈ కొత్త క్రీడా, వినోద సౌకర్యాల ఏర్పాటును ఉత్సాహంగా స్వాగతించారు.

# భక్తిశ్రద్ధల మధ్య ఘనంగా ఊరడమ్మ ఉత్సవాలు

**- వైభవంగా అమ్మవారి విగ్రహ ఊరేగింపు.**



**భిక్నూర్, జూలై 3 :**
బిక్నూర్ మండలంలోని కాచాపూర్ గ్రామంలో ఊరడమ్మ ఉత్సవాలను శుక్రవారం అత్యంత భక్తిశ్రద్ధలతో, వైభవోపేతంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అమ్మవారి విగ్రహాన్ని గ్రామ ప్రధాన వీధుల గుండా మేళతాళాలు, డప్పు చప్పుళ్లు, భక్తుల జయజయధ్వానాల మధ్య ఘనంగా ఊరేగించారు.అనంతరం వేదమంత్రోచ్చారణల నడుమ ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించి అమ్మ వారిని ప్రతిష్ఠించారు. గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో తరలివచ్చి మొక్కులు చెల్లించుకుని అమ్మవారి దర్శనం చేసుకున్నారు. ఆలయ ప్రాంగణం భక్తజనంతో కిటకిటలాడుతూ ఆధ్యాత్మిక శోభను సంతరి ంచుకుంది.ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, ప్రజాప్రతినిధులు, ఉత్సవ కమిటీ సభ్యులు, యువ కులు, మహిళలు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని ఉత్సవాలకు మరింత వైభవం తీసుకొచ్చారు.

# కాంగ్రెస్ పార్టీ నాయకులు కోయల్ కార్ మస్తాన్ వారి గృహప్రవేశం లో పాల్గొన్న ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్



**రాజన్న సిరిసిల్ల జిల్లా /వేములవాడ జులై, 03**
స్టార్ త్రినేత్రం, వేములవాడ: కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులుకోయల్ కార్ మస్తాన్ వారి నూతన గృహప్రవేశం లో వేములవాడ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ పాల్గొని వారికి శుభాకాంక్షలు తెలియజేసినారు. ఈ కార్యక్రమంలో సాయి రూప చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపక అధ్యక్షులు ఎద్దండి రాజు, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొని వారికి శుభాకాంక్షలు తెలియజేశారు.

printed published and owned by CHILVERA SHIVAKUMAR and printed JWAALA PRINTERS H.NO.- 10-15/1/A, KUMMARI GAINI,MANDAL PAPANNAPETA, DISTRICT, MEDAK, TELANGANA- 502303- Gmail.medaktoday94@gmail.com,Editor: CHILVERA SHIVAKUMAR. RNI NO.TELTEL. 2023 ,88524, 9948265095.9494117870..